క్లుప్తంగా

ఘనంగా నేషనల్ సైన్స్ రెవల్యూషన్ డే

దర్శి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ తరపున 'నేషనల్ సైన్స్ రేవల్యూషన్ డే' ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభుదాస్, బోటనీ ఆధ్యాపకుడు డాక్టర్ వెంకటరమణ మాట్లాడారు. కార్యక్రమానికి ఫిజిక్స్ ఆధ్యాపకులు డాక్టర్ కె.నరేష్, సీహెచ్ ప్రవీణ, కెమిస్ట్రీ ఆధ్యాపకుడు రమేష్, డాక్టర్ రెడ్డి, బోటనీ ఆధ్యాపకులు డాక్టర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పోషకాహారంతో దీర్ఘకాల వ్యాధులు దూరం


మాట్లాడుతున్న సీడీపీఓ పరిమళ

కురిచేడు: స్థానిక నుసుంబజార్ అంగన్‌వాడీ సెంటర్‌లో సీడీపీఓ ఆర్.పరిమళ ఆధ్వర్యంలో 8వ రాష్ట్ర పోషణ మాసం ప్రారంభించారు. సీడీపీఓ పరిమళ మాట్లాడుతూ పోషకాహారం తీసుకుంటే పెద్దలు, పిల్లల్లో ఎన్నోరకాల దీర్ఘకాల వ్యాధులు రావని, ఉబకాయం వంటి లక్షణాలు పిల్లలలో దరిచేరవని వివరించారు. రోజూ మనం తీసుకునే ఆహారంలో సమతుల ఆహారం ఉండేలా చూసుకోవాలని, ఆకుకూరలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు లభించే ఆహార పదార్థాలు తీసుకోవాలని వివరించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.సునీత పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దు


పొగాకు సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏఓ లక్ష్మీనారాయణ

పెద్దారవీడు: రైతులు ఖరీఫ్, రబీ సీజన్లో నల్లబర్లీ పొగాకు సాగు చేయవద్దని వ్యవసాయాధికారి ఎస్.లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలో బద్వీడుచెర్లోపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పొగాకు పంటను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్ 740 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పొగాకు సాగు చేయవద్దని కోరారు. మండల పరిధిలో రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉందని, సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ ద్వారా నమోదు చేయించుకున్న రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని, పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసిన నేలలోని సేంద్రియ కర్బన శాతాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ పనిముట్లు, సూక్ష్మ సేద్యంలో 90 శాతం సబ్సిడీతో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు సరఫరా చేస్తున్నామని, అవసరమైన రైతులు స్థానిక వీఏఏల వద్ద పేరు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని చెప్పారు. వీఏఏ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు


గాయపడిన కిన్నెర సునీల్

పెద్దారవీడు: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న యువకుడు రోడ్డు పక్కన నిలిచిన లారీని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని సానికవరం సమీపంలో బుధవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. నాలుగు రోజుల నుంచి లారీ మరమ్మతులకు గురి కావడంతో రోడ్డు పక్కన నిలిపి ఉంది. సానికవరం గ్రామానికి చెందిన కిన్నెర సునీల్ ద్విచక్ర వాహనంపై దోర్నాలకు బయల్దేరారు. అదే సమయంలో అగి ఉన్న లారీని సునీల్ ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ గాయాలైన యువకునికి ప్రథమ చికిత్స చేసిన అనంతరం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

ఇంటి పన్ను ఆన్‌లైన్ సవరణకు అవకాశం

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని గృహ యజమానులు ఇంటి పన్నులకు సంబంధించి ఆన్‌లైన్‌లో సవరణలు చేయించుకోవాలని కమిషనర్ నారాయణరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పొదిలి, కంభాలపాడు, నందిపాలెం, మాదాలవారిపాలెంలోని గృహాలకు సంబంధించి ఇంటిపన్ను ఆన్‌లైన్‌లో నమోదు కాకున్నా, పేరు, భర్త, తండ్రి పేరులో లేదా డోర్ నంబర్ తప్పు పడినా సవరణ కోసం సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ కోరారు.

అధికారులు సమాచారం ఇవ్వకుంటే ఎలా?



దొనకొండ: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉష


తాళ్లూరు: మాట్లాడుతున్న ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు

● సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ధ్వజం

దొనకొండ: సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని, ప్రభుత్వాలు మారటం సహజమేనని, అధికారులు ప్రభుత్వానికి తొత్తుగా మారడంతో పరిపాలన కుంటు పడిందని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆమె అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసినప్పుడు వైఎస్సార్ సీపీ మద్దతు సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులకు సమాచారం ఇవ్వటం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన ఏ ఒక్క పనినీ అధికారులు పరిష్కరించలేదని మండిపడ్డారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్ఎండీ దావూద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద మండలంలో 5 గ్రామాలు ఎంపికయ్యాయని, వాటిలో మల్లంపేట, భూమనపల్లి, కొచ్చెర్లకోట, ఎస్ఎస్‌పల్లి, వీవీపురం ఎంపికయ్యాయన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.20 లక్షలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, గ్రామాల్లో సర్వే పూర్తయిన వెంటనే అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. వైద్యాధికారి చంద్రమౌళి మాట్లాడుతూ స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం కింద ఆరోగ్యకర మహిళలు తమ బలమైన కుటుంబాల కోసం గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఈ నెల 18 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో రైతులు నల్లబర్లీ పొగాకు సాగు చేసి నష్టపోవద్దని, వైట్ బర్లీ పర్మిషన్ ప్రకారం సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వి.బాలకృష్ణనాయక్ తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ సోలార్ ఏర్పాటు చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీల కుటుంబాలకు సోలార్ బిగిస్తామని విద్యుత్ ఏఈ షేక్ నాగూర్ తెలిపారు. స్థానిక అరబస్తాన్‌కు, యర్రబాలెం గ్రామానికి లో వోల్టేజీ సమస్య ఉందని మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ గఫార్, దొనకొండ-2 ఎంపీటీసీ తాల్లూరి లక్ష్మీ నగేష్ సమావేశం దృష్టికి తెచ్చారు. స్పందించిన ఏఈ ప్రతిపాదనలు తయారు చేశామని, వెంటనే లోవోల్టేజీ సమస్య లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తామని తెలిపారు. చందవరం నుంచి వయా కొచ్చెర్లకోట మీదుగా మార్కాపురానికి గతంలో ఆర్‌టీసీ బస్సు నడిపే వారని, నేడు ఆ సర్వీసు లేక పోవటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్ సభ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆర్‌టీసీ సిబ్బంది.. సమస్యను డిపో మేనేజర్‌కు తెలియజేస్తామన్నారు. గత సమావేశంలో దొనకొండ నుంచి వయా ఇండ్లచెరువు మీదుగా గజ్జలకొండకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని, ఆ రోడ్డు పంచాయతీరాజ్ ఆధీనంలో ఉందని, ఆ రోడ్డును ఆర్‌అండ్‌బీకి మార్చే విధంగా ప్రతిపాదనలు పంపాలని ఎంపీపీ ఉషామురళి, జెడ్పీటీసీ సుధాకర్ సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సాగర్ జలాలు గ్రామాలకు దొనకొండ పట్టణం నుంచి సక్రమంగా సరఫరా కాలేదని, గత సమావేశంలో ఇదే విషయాన్ని చర్చించామని, నేటికీ ఆ సమస్య సమస్యగానే మిగిలిందని ప్రజాప్రతినిధులు సమావేశంలో గళమెత్తారు. స్పందించిన ఏఈ కిరణ్‌కుమార్ నీటి సమస్య లేకుండా తమ సిబ్బందితో పైపులైన్ మరమ్మతులు చేపట్టి సజావుగా సాగర్ జలాలు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మండల విద్యాధికారి ఎస్.సాంబశివరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధికారుల గైర్హాజర్‌పై ఎంపీపీ ఆగ్రహం

తాళ్లూరు: మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌కు అధికారులు గైర్హాజరు కావడంపై ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమాలకు హాజరు కాకుంటే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఎలా ప్రజలకు తెలుస్తాయని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకారెడ్డి ప్రభుత్వ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సమస్యలను సభల్లో చర్చిస్తున్నారు తప్ప అసలు అధికారులు గ్రామాల్లో తిరగడం లేదన్నారు. ప్రజా సమస్యలు ఎమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎంపీడీవో ఎస్.సత్యం, తహసీల్దార్ బీవీ రమణరావు సూచించారు.

కొండయ్యకు ఎమ్మెల్యే బూచేపల్లి పరామర్శ


కొండయ్యను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బూచేపల్లి

దొనకొండ: మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన కటారు కొండయ్య కొన్ని రోజుల నుంచి పక్షవాతం వ్యాధితో మంచం ఎక్కాడు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి రామాపురం గ్రామంలోని కొండయ్య ఇంటికి వెళ్లి బుధవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రామాపురం ఎస్సీ కాలనీకి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త మురికిపూడి దావీదు, మరియమ్మల కుమారుడు సాల్మన్ వివాహానికి హాజరై దంపతులను దీవించారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, ఎంపీటీసీలు బందారు రాజు, ఆది సుబ్బారావు, తాల్లూరి నగేష్, సర్పంచ్ గొంగటి మహేష్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, మండల ఉపాధ్యక్షుడు ఇండ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ మైనార్టీ కార్యదర్శి గుంటు పోలయ్య, మండల ఎస్సీ సెల్ వినుకొండ కొండలరావు, గొంగటి పోలిరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, హర్షవర్ధనరెడ్డి, రాచగొర్ల శివ, కొండబోయిన ఆదినారాయణ, మండల యూత్ వడ్లమూడి బుజ్జి, కిన్నెర ప్రసాద్, పులిమి శివ, ఐలూరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం


లాంగ్ జంప్ చేస్తున్న క్రీడాకారిణి

పెద్దదోర్నాల: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎంఈఓ మస్తాన్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలని సూచించారు. గెలుపోటములు సర్వసాధారణమని, ఓటమి గెలుపుకు తొలిమెట్టు అని, ఓడినంత మాత్రాన నిరుత్సాహానికి గురికాకుండా పోటీల్లో పాల్గొనాలన్నారు. స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అండర్-14, అండర్-17 క్యాటగిరిల్లో బాల బాలికలు పోటీలల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ చాటారు. 100, 200,400, 800 మీటర్ల పరుగు పందెం, 80 మీటర్ల హార్డీల్స్, హైజంప్, లాంగ్ జంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, రిలే లాంటి అథ్లెటిక్ ఈవెంట్స్ నిర్వహించారు. ఎంఈఓ మస్తాన్ నాయక్‌తో పాటు బట్టు కళాశాలల అధినేత బట్టు రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న తాంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు, పి.రామానాయక్, హెచ్ రామానాయక్, సిద్ధు, తులసీనాయక్, బాబు, అపర్ణ, సరస్వతీబాయి, అయూబ్ పాల్గొని క్రీడలను పర్యవేక్షించారు.


షాట్‌పుట్ వేస్తున్న బాలిక


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో మరియదాసు

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యం

పుల్లలచెరువు: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ఎంపీడీవో మరియదాసు అన్నారు. బుధవారం మండలంలోని పిడికిటివానిపల్లి జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన క్రీడల పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని చెప్పారు. క్రీడల్లో రాణిస్తే మంచి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని, చదువు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉందని, ప్రతి విద్యార్థి క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు. పుల్లలచెరువు జెడ్పీ, పీవీపల్లి జెడ్పీ, గారపెంట, మురుకిమళ్ల ఆశ్రమ పాఠశాలలు, సిద్ధార్థ, శతకోడు జెడ్పీ పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు పీడీ హనేనాయక్ తెలిపారు. హెచ్‌ఎం వెంకటేశ్వరెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీసుల దాడులు

● మద్యం అక్రమంగా విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు


మద్యం బాటిళ్లు చూపుతున్న ఎక్సైజ్ ఎస్సై, సిబ్బంది

దర్శి: మండలంలోని లంకోజనపల్లి, దర్శిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరిపై బుధవారం కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మద్యం అక్రమ అమ్మకాలను నిరోధించడంలో భాగంగా దర్శి ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వీఆర్ సత్యనారాయణరావు ఆధ్వర్యంలో దర్శి మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులపై దాడులు చేసి ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. లంకోజనపల్లి సమీపంలో నరసింహారావు అనే వ్యక్తి నుంచి 10 మద్యం సీసాలు, మల్లేశ్వరి అనే మహిళ నుంచి 10 మద్యం సీసాలు ఉండటంతో కేసులు నమోదు చేశారు. పది నెలల కాలంలో బెల్ట్‌షాపులపై దాడులు చేసి సుమారు 114 కేసులు నమోదు చేశారు. సుమారు 1235 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వ్యక్తులపై దాడులు చేసి 29 కేసులు నమోదు చేశారు. 100 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. దర్శి ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఖాసిం పీరా, శ్రీనివాసులు, ఈజీ సాయిబాబా, శ్రీనివాసులు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


ఉపాధ్యాయుడితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ

దర్శి: స్థానిక గురుకుల పాఠశాలలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య సలహాలు, సీజనల్ వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వ్యాధి వస్తే, ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని, హ్యాండ్ వాష్ ప్రతిసారీ చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరాలు వచ్చినప్పుడు ప్రత్యేకంగా ఉంటూ మందులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో యూపీహెచ్‌సీ వైద్యాధికారి చేతన్, హెచ్‌వీ సుహాసిని, సబ్ యూనిట్ ఆఫీసర్ బసవారెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు రాజేశ్వరి, శిరీష, ప్రశాంతి, ఏఎన్‌ఎంలు మస్తానమ్మ, పార్వతి, ఆశాలు నారాయణమ్మ, శివపార్వతి, మాధవీలత, సుశీల పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విశ్వకర్మ జయంతి


అన్నదానం చేస్తున్న భక్తులు


విశ్వకర్మ, గాయత్రీదేవిల మూలవిరాట్‌లు

కురిచేడు: స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ గాయత్రీ సమేత విశ్వకర్మ భగవానుల విగ్రహాలకు ఉదయమే పంచామృత అభిషేకాలు, ఇతర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ మండపారాధన పూజలు చేశారు. ఆ తర్వాత విశ్వకర్మ యజ్ఞ క్రతువును శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూర్ణాహుతి అన్న సంతర్పణ చేశారు. భక్తులు విరివిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

దర్శి: విశ్వకర్మ జయంతి మహోత్సవం సందర్భంగా పట్టణంలోని బంగారమ్మ బావి వద్ద బ్రహ్మంగారి దేవస్థానంలో బుధవారం ఉదయం అభిషేకం జరిగింది. దర్శి మండల పరిధిలోని విశ్వబ్రాహ్మణులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బ్రహ్మంగారి దేవస్థానం వద్ద యజ్ఞం, విశ్వశాంతి హోమం నిర్వహించారు. పట్టణంలోని ప్రముఖుల సమక్షంలో కేక్ కట్ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. దర్శి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ ప్రముఖులు కంచర్ల శ్రీనుబాబు, గొల్లపాటి శ్రీనివాసచారి, ఆరికట్ల కనక రత్నాచారి, సోడా చంద్రశేఖరాచారి పాల్గొన్నారు.

సవరణలు ఉపసంహరించుకోవాలి

దర్శి: సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్‌కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సవరణలు ఉపసంహరించుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం కోరింది. దర్శి యూనిట్ విశ్రాంత ఉద్యోగుల కార్యవర్గ సమావేశం బుధవారం విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఐ. వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవరణలు అమలైతే కేంద్ర సర్వీస్‌లో దీర్ఘకాలం పనిచేసిన రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లపై కూడా ఈ ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు రావాల్సిన నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎస్.రామారావు, కార్యవర్గ సభ్యులు రత్నయ్య, వి.బాలాజీరావు, సుబ్బారావు, ఎన్‌వీ సుబ్బయ్య, ఆర్.వెంకటరెడ్డి, జేవీ సుబ్బయ్య, జి.నాగిరెడ్డి, శారమ్మ, జి. దేవసహాయం, సీహెచ్‌వీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

టీచర్ నాగమ్మకు ఘన సన్మానం


సన్మానం అందుకుంటున్న నాగమ్మ

దర్శి: మండలంలోని బొట్లపాలెం ఎస్సీ పాఠశాలలో బదిలీపై వెళ్లిన జీవీ నాగమ్మకు ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్, ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖాధికారులు రఘురామయ్య, రమాదేవి, గౌరవ అతిథులుగా ఏపీటీఎఫ్ (హెచ్) జిల్లా అధ్యక్షుడు బి.వెంకటరావు, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను హాజరయ్యారు. రాజశేఖర్ మాట్లాడుతూ బొట్లపాలెం ప్రజలు పాఠశాలను అభివృద్ధి చేశారని, పాఠశాలకు అవసరమైన మౌలిక వసతుల కోసం సహకారం అందిస్తున్నారని చెప్పారు. గొల్లపాటి తిమోతి పాఠశాలకు స్పీకర్ బాక్సు అందజేశారని చెప్పారు. ఎనిమిదేళ్లు పాఠశాలలో పని చేసి బదిలీపై తూర్పు వీరాయపాలెం వెళ్లిన జీవీ నాగమ్మను ఉపాధ్యాయులు, అధికారులు ఘనంగా సత్కరించారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు దేవదాస్, ఏడుకొండలు, విజయ్‌భాస్కర్, మల్లీశ్వరి, ఎంపీ శేషకుమారి, నాగరాజమ్మ, జి.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు

నీటితొట్ల నిర్వహణలో నిర్లక్ష్యం


గేదెలను నీటి తొట్టిలో దించి శుభ్రం చేస్తున్న వ్యక్తి

కంభం: పశువుల దాహార్తి తీర్చేందుకు జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన నీటి తొట్ల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడింది. కందులాపురం పంచాయతీ పరిధిలోని జగనన్న లేఅవుట్ సమీపంలో పశువులను మేతకు తీసుకెళ్లిన వారు అక్కడ ఉన్న నీటి తొట్టిలోకి గేదెలను దించి శుభ్రం చేస్తున్నారు. దీంతో తాగునీరు మొత్తం మురుగుమయం అవుతున్నాయి. ఆ తర్వాత దప్పిక తీర్చుకునేందుకు వచ్చిన పశువులు మురుగునీటిని తాగేందుకు ఇష్టపడటం లేదు. పంచాయతీ సిబ్బంది నీటి తొట్లను పర్యవేక్షిస్తూ పశుపోషకులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఓటర్ల పునఃపరిశీలనపై సమీక్ష

కంభం: ఓటర్ల పునఃపరిశీలన కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి వెంకటరామిరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. 2002-2022 మధ్య ఓటర్ల జాబితా, ఎలక్షన్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై సూచనలిచ్చారు. కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ కమిషనర్ రమణబాబు, తహసీల్దార్లు వి.కిరణ్, జితేంద్ర, నాగార్జునరెడ్డి, భాగ్యలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


సూచనలిస్తున్న ఎస్‌డీసీ వెంకటరామిరెడ్డి

ఆవాస్ దివస్‌పై అవగాహన కల్పించాలి


అంగీకార్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కమిషనర్, సిబ్బంది

గిద్దలూరు రూరల్: పీఎంఏవై ఆవాస్ దివస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక నగర పంచాయతీ కమిషనర్ ఈవీ రమణబాబు పేర్కొన్నారు. పీఎంఏవై పథకం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంగీకార్ పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 లో భాగంగా అంగీకార్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్ యోజన, నూతన గృహ ప్రవేశాలు అంగీకార్ ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ ఖదీర్‌బాషా, ఏఈ మహేష్‌రెడ్డి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.